తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం, 19.04.2024 పేజీలు : 08
Follow :

# కాంగ్రెస్‌కే పట్టం కట్టండి



- ఇల్లందకుంట రామాలయ అభివృద్ధికి ఎంపీగా బండి చేసిందేమిటీ?
- 23 నుంచి ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తాం:మంత్రి పొన్నం ప్రభాకర్

**హుజురాబాద్, ఏప్రిల్ 18 ( జనం సాక్షి) :** ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాల నిరాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుజూరాబాద్లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహాక సమావేశంలో భాగంగా నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...దొంగతనంగా తెలంగాణను ఏర్పాటు చేశారని అమరవీరులను అవమానిస్తూ తెలంగాణపై ప్రధాని మోడీ అవహేళనగా మాట్లాడిన చరిత్ర ఆయనది అన్నారు. 10 సంవత్సరాలు గా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ, రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్లు ప్రజల కోసం ఏం చేశారో చెప్పాలని, ఆ పార్టీల అభ్యర్థులు బండి సంజయ్, వినోద్ కుమార్లు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారో చెప్పాలన్నారు. రాముడి భక్తుడిని అని చెప్పుకునే బండి సంజయ్ ఎంపిగా ఇల్లందకుంట రామాలయానికి ఏం చేశారో, అభివృద్ధి ఎందుకు చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు. నేను కూడా రాముడి భక్తుడినేనని గతంలో ఎంపీగా నేను చేసిన అభివృద్దే కన్పిస్తుందన్నారు. 10 సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి ఉంది, మొన్నటి వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంది. గతంలో నేను 5 సంవత్సరాలు ఎంపిగా చేశా, నా తరువాత వినోద్ కుమార్, ఇప్పుడు బండి సంజయ్ ఎంపిగా ఉన్నారు ఏ గ్రామంలోకి వెళ్లి అయినా బండి సంజయ్ ఆ గ్రామానికి ఏమైనా చేశారా అని అడగాలన్నారు. బీజేపీ 10 సంవత్సరాల్లో తెలంగాణకుఏమి చేయలేదని, నరేంద్ర మోడీ కి తెలంగాణ లో ఓట్లు అడిగే హక్కు ఉందా ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ బూత్లలో మెజారిటీ తెచ్చుకోవాలని, బూత్లలో మెజార్టీ తీసుకువచ్చే నాయకులు, కార్యకర్తలకు పదవుల్లో ప్రధాన్యత కల్పిస్తామన్నారు.

మిగతా 2లో..




## సమస్యల ఒడిలో గ్రంథాలయాలు

అన్నివర్గాల ప్రజలకు విజ్ఞానాన్ని పంచే గ్రంథాలయాలు సమ స్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయి. నిధుల లేమి, మౌలిక వసతుల కొరత, అరకొర సిబ్బంది, తదితర సమస్యలు గ్రంథాలయాలను పట్టిపీడి స్తున్నాయి. సంబంధిత అధికారుల ఉదాశీన వైఖరి వల్ల గ్రంథాలయాల్లో సమస్యలు తిష్ట వేశాయి. జుక్కల్ నియోజకవర్గ కేంద్రంతో పాటు వివిధ మండలాల గ్రంథాలయాలలో నిర్వా హకులు లేకపోవడం అదేవిధంగా పాత మెటీరియల్స్ తోనే కొనసాగుతున్నాయని సదరు విద్యార్థులు బాధపడుతున్నారు. ఉన్నత లక్ష్యాలతో ఏర్పాటు చేసిన గ్రంథాలయ సంస్థ కునారిల్లుతోంది. పురోభివృద్ధి సాధించాల్సిన గ్రంథాలయాలు తిరోగమన బాట పడుతున్నాయి. సాంకేతికత అభివృద్ధి చెందినా గ్రంథాలయాల్లో విద్యార్థులు పూర్తిస్థాయి సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించుకోలేక పోతున్నారు. టెట్ డీఎస్సీ వంటి వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే ఉపాధ్యాయ, ఇంజనీరింగ్ విద్యార్థులు, పండితులకు కావాల్సిన రిఫరెన్స్ పుస్తకాలు కూడా లభించని దౌర్భాగ్య పరిస్థితి గ్రంథాలయాల్లో నెలకొంది. ఎమ్మెల్యే ప్రత్యేక ఈ సమస్యకు పరిష్కారం చూపాలని విద్యార్థులు కోరుతున్నారు.



## ఇటు నిండుకుండలా చెరువు.. అటు కొతకు గురైన కట్ట

ఆర్మూర్ మండలం గోవింద్‌పెట్ గ్రామంలోని పెద్ద చెరువు కట్ట కోతకు గురై ప్రమాదం పొంచి ఉంది. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు చెరువు పూర్తిస్థాయిలో నిండి నిండుకుండలా మారింది. ఒక దశలో కట్టపై నుంచి నీరు ప్రవహించే అవకాశం ఏర్పడింది. ఈ పరిస్థితిలో చెరువు కట్ట కోతకు గురై మట్టి కొట్టుకుపోయింది. నీటిపారుదల శాఖ అధికారులు ఈ చెరువు కట్టను పరిశీలించి కోతకు గురైన ప్రాంతంలో రాళ్లతో రక్షణ కవచాన్ని ఏర్పాటు చేయాలి.అధికారులు కోతకు గురైన ప్రాంతంలో కట్ట తెగిపోకుండా చర్యలు తీసుకోవాలి. లేనట్లయితే వచ్చే వర్షాకాలంలో భారీ వర్షాలు కురిస్తే కోతకు గురైన కట్ట వద్ద మట్టి కొట్టుకుపోయి గండిపడే అవకాశం ఉంది. కట్టకు గండి పడితే కట్ట కింద వేసిన పంటలు నీట మునిగే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా ఆర్మూర్‌లోని నీటిపారుదల శాఖ అధికారులు చెరువును పరిశీలించి నివారణ చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

- ఆర్మూర్ (జనంసాక్షి):

# ఎన్నికల నియమావళి ఉల్లఘించరాదు

## ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా



**పెద్దపల్లి,ఏప్రిల్ 18(జనంసాక్షి) :** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో అభ్యర్థుల ఎన్నికల ప్రచార ఖర్చులు పరిశీలించేందుకు ఎన్నికల కమీషన్ కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు జిల్లాకు చేరుకున్నారు.భారత ఎన్నికల కమీషన్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా సమీర్ నైరంతర్యా ను ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమించడం జరిగింది.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తన చాంబర్ లో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులతో ప్రత్యేకంగా సమావేశ మయ్యారు.జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ బృందాలు వాటి పనితీరు తదితర అంశాలను కలెక్టర్ ఎన్నికల పరిశీకులకులకు వివరించారు. అనంతరం సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని ఎన్నికల వ్యయ పరిశీలకులు పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు.ఈ కార్యక్రమంలో డి.సి.ఓ. శ్రీమాల, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీనివాస్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, సోషల్ మీడియా ఇంచార్జ్జి నరహరి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటితోనే మానవ మనుగడ

### భూగర్భ జలాలు పెంపోందించడం మనందరి బాధ్యత: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి,ఏప్రిల్ 18(జనంసాక్షి) :** భూ గర్భ జలాలను పెంపోందించడం మనందరి బాధ్యత అని, ఇందులో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా

మిగతా 2లో..



## తొలి రోజు నాలుగు నామినేషన్లు

**పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి,ఏప్రిల్ 18(జనంసాక్షి) : పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో తొలి రోజు 4 నామినేషన్లు స్వీకరించినట్లు పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 02- పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో స్వతంత్ర అభ్యర్థులు దూడ మహిపాల్, దుర్గం రాజ్ కుమార్, నూకల నవీన్ , అక్కపాక తిరుపతి లు తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సమాజ్వాది పార్టీకి మారం తిరుపతి యాదవ్ రాజీనామా



**పెద్దపల్లి,ఏప్రిల్ 18(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వారి నివాసంలో పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన సుల్తానాబాద్ మండల అధ్యక్షులు సదానందం యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జూలపల్లి మండల అధ్యక్షుడు మారం వెంకటరమణ యాదవ్, ఎలిగేడు మండల అధ్యక్షులు తంగేళ్ల శ్రీనివాస్ యాదవ్, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు తాత రాజు యాదవ్, ఓదెల మండల అధ్యక్షులు ఐలయ్య యాదవ్ తో కలిసి పత్రికా ముఖంగా సమాజ్ వాది పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ వ్యక్తిగత కారణాలతో పార్టీ సిద్ధాంతాలకు, ఎజెండా అంశాలకు పనిచేయ లేకపోతున్నానని సమాజ్వాది పార్టీ నా కుటుంబమని నా కుటుంబం నుంచి నేను వెళ్ళిపోతున్నందుకు చాలా బాధగా ఉందని తెలియపరుస్తూ సమాజ్వాది పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ మా రాజీనా మాలను ఆమోదించాలని కోరుతూ రాజీనామాలు సంయుక్తంగా చేయడం జరిగింది.

### కోనరావుపేట లో ఘనంగా సీతారాముల కళ్యాణం

**పెద్దపల్లి,ఏప్రిల్ 18(జనంసాక్షి) :** జూలపల్లి మండలం ,కొనరావుపేట గ్రామాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవం లో పెద్దపల్లి శాసన సభ్యులు,టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణరావు తో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, జూలపల్లి మాజీ సర్పంచ్ నరసింహ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషులతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరారు. పిఏసిఎస్ చైర్మన్ వేణుగోపాలరావు, సుల్తానాబాద్ జెడ్పిటిసి ప్రకాష్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, హనుమాన్ దీక్ష పరులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పన్ను వసూళ్లలో చేతివాటం

## ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీలో అధికారుల చేతివాటం

**ముస్తాబాద్ ఏప్రిల్ 18 (జనం సాక్షి)**
ఒరిజినల్ బిల్లులో ఒకటి,డూప్లికేట్ బిల్లులో మరొకటి పంచాయితీ ఆదాయానికి గండి, పైసలిస్తే గ్రామపం చాయతీలో ఏ పనైనా నిమిషంలో అయితుంది ము స్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ పట్టణ ప్రజలు జిల్లా స్థ్య అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు ఇంచార్జి కార్యదర్శి హయాంలో అక్రమాలుముస్తాబాద్ మేజర్ పంచాయతీ పన్నుల వసూళ్ల లో భారీ అక్రమాలు చోటు చేసుకున్నా యి. ప్రజలు కట్టిన పన్నులకు, ఇచ్చిన రసీదు లకు ఎక్కడ పొంతన లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ప్రజలు కష్టపడి సంపాదించి కట్టిన పన్నులు, సిబ్బంది జేబుల్లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. బిల్ కలెక్టర్ కుమ్మక్కై ముస్తాబాద్ పంచాయతీ ఆదాయానికి గండి కొట్టారని ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు. మెంగని శ్రీనివాస్ పేరుతో ఇచ్చిన రశీదులో రూ. 2712 ఉండగా, పంచాయతీ రికార్డుల లో ఉన్న డూప్లికేట్ రశీదులో రూ. 1389 ఉంది. ఇలా ఆరు నెలల లుగా వందలాది మంది ప్రజల వద్ద వసూలు చేసిన పన్నులు



పక్కదారి పట్టాయి. గతంలో నకిలీ రశీదుల బాగోతం మరువక ముందే, అసలు బిల్లులకు, డూప్లికేట్ బిల్లులకు భారీ తేడాలు ఉన్నాయి. అలాగే జరిమానాలు వసూళ్ళలో సైతం ఒకే రశీదుపై ఇద్దరి కంటే ఎక్కువ ఇచ్చారు. పాలక వర్గం పదవి కాలం ముగియడంతో 4 నెలలుగా పన్నులు, జరిమానాల రూపంలో వచ్చిన ఆదాయం దుర్వినియోగమైనట్టు తెలుస్తుంది. ఇండ్ల అనుమతులు, పన్నుల పై వచ్చిన ఆదాయంలో పూర్తి విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**-అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**
**-ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షల నిర్వహణ**



పెద్దపల్లి,ఏప్రిల్ 18(జనంసాక్షి) : ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు జరిగే ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పెద్దపెల్లి జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.మన పెద్దపల్లి జిల్లాలో ఓపెన్ 10వ తరగతి పరీక్షల నిర్వహణ కోసం 2 పరీక్ష కేంద్రాలు, ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం 3 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 10వ తరగతి , ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, డిప్యూటీ తహసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా తనిఖీలు నిర్వహించాలని, ప్రశ్నాపత్రాల తరలింపు, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్షల సమయంలో విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, పెద్దపల్లి మునిసిపల్ కమిషనర్ వెంకటేష్, పోలీస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల నియంత్రణపై అవగాహన

**- పెద్దపల్లి అగ్ని మాపక అధికారి డి.శ్రీనివాస్**




పెద్దపల్లి,ఏప్రిల్ 18(జనంసాక్షి) : పెద్దపల్లి పట్టణంలో ఉన్న పలు పెట్రోల్ బంక్ లలో గురువారం ఉదయం అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ పెద్దపల్లి అగ్ని మాపక అధికారి డి.శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని వి.ఎల్.జి మల్లేశం, విజయలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్, శ్రీ రాజరాజేశ్వర ఫిల్లింగ్ స్టేషన్, జకోటియా ఫిల్లింగ్ స్టేషన్ నందు అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టీ సిస్టమ్ ను పరిశీలించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరికరాలు నిబంధనల మేరకు అందుబాటులో ఉంచుకోవాలని, అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించాల్సిన తీరుపై సిబ్బందికి అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రికల్ ఫైర్ జరిగినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించడం జరిగిందనీ తెలిపారు. పెట్రోల్ పంపులలో పనిచేసే సిబ్బందికి ఫైర్ ఎక్స్టింగిషర్లు ఎలా వాడాలో పూర్తిగా తెలిసి ఉండాలని, దీనికి సంబంధించి యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ మహేందర్ రెడ్డి, డ్రైవర్ ఆపరేటర్ జి.శ్రీనివాస్, పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక సిబ్బంది శ్రావణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, హెూమ్ గార్డు ఎండి. అజ్జు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటితోనే మానవ మనుగడ

కలెక్టరేట్ ప్రాంగణంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ తో కలిసి ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలంలో కురిసే ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టుకుని భూ గర్భ జలాలను పెంపోందించుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద వర్షపు నీటిని ఇంకేలా చేసేందుకు వీలుగా 19 స్పాట్లను గుర్తించి ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని, వచ్చే వర్షాకాలం నాటికి ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వాటర్ హార్వెస్టింగ్ లో భాగంగా మనమంతా ఇంకుడుగుంతలను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కే పట్టం కట్టండి

ఎమ్మెల్యేగా, మంత్రిగా మీ ఆశయాలు నెరవేరుస్తున్న మీ బూత్లలో మీరు గెలవాలి, కష్టపడి పని చేయాలని అన్నారు. 23 నుంచి ప్రతి నియోజకవర్గంలో, మండలంలో, గ్రామాలలో, బూత్ లో పర్యటిస్తామని అన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు వెలిచాల రాజేందర్ రావు, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జీ పురుమల్ల శ్రీనివాస్, నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి,ఏప్రిల్ 18(జనంసాక్షి) : భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం లోక్ సభ ఎన్నికలకు ఏప్రిల్ 18న గురువారం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పార్లమెంటరీ స్థానాలకు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నాల్గవ విడతలో ఎన్నికలు జరుగు తున్నాయని, ఇందులో భాగంగా పెద్దపల్లి పార్లమెంటరీ స్థానానికి గురువారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశామని అన్నారు. ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని, ప్రభుత్వ పని దినాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ వద్ద నామినేషన్లు స్వీకరించనున్నట్లు, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటీని, ఏప్రిల్ 29 వరకు ఉప సంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.



## వేసవి కాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు



**గోదావరిఖని, ఏప్రిల్ 18, (జనంసాక్షి) :** ఆర్‌జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీని వాస్ ఆదేశాల మేంకు రామగుండం ఏరియా హాస్పిటల్ డిప్యూటీ సీఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వ ర్యంలో జీడీకే.1 అండ్ 3 గని వద్ద ప్రపంచ వేసవి కాలంలో తీసుకోవలసిన ఆరోగ్య జాగ్ర త్తలు గురించి ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్.సుమన్ ఉద్యోగులకు అవగాహన కల్పిం చారు.ఈ సందర్భంగా డాక్టర్ సుమన్ మాట్లాడుతూ ఎండా కాలంలో వడదెబ్బ తలగకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు, వడదెబ్బ ప్రథమ చికిత్స గురించి వివరిం చారు .వేసవికాలంలో నీరు ఎక్కువగా తీసుకోవాలని, మజ్జిగ నిమ్మరసం వంటి ద్రవాలు సేవించాలని, ఎండలోకి వెళ్లాల్సి వచ్చినప్పుడు టోపీ లేదా తలపాగా లేదా గొడుగు, ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు.వేసవి కాలంలో శీతలపా నీయాలు, మద్యం సేవించడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది అని చెప్పారు. తాజా పళ్ళు, కూరగా యలు, బీన్స్ వంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవా లన్నారు. ధూమపానం ,మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జీడీకే.1 అండ్ 3 గనిమేనేజర్ రమేష్‌బాబు, రక్షణ అధికారి శ్రీనివాస్‌రావు, ఏఐటియుసి పిట్ సెక్రెటరీ మనాల శ్రీనివాస్, సంక్షేమ అధికారి ఇక్బాల్‌షరీఫ్, ఇతర అధికారుల, ఉద్యోగస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య




**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 18, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలంలో కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన వారితో కార్యకర్తలు సమన్వ యంతో పనిచేయాలని గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు దొమ్మాటి నర్సయ్య పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకటరెడ్డి పార్టీలో చేరిన సందర్భంగా మాట్లాడుతూ కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని కలుపుకొని పనిచే యాలని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇతర పార్టీల నుండి వస్తున్న నాయకులను కాంగ్రెస్ పార్టీలో కలుపుకొనిపోవడానికి సిద్దంగా ఉన్నామన్నారు. బిఎస్‌పి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ ఎడ్ల రాజకుమార్, ఎల్లారెడ్డిపేట మాజీ ఉపసర్పంచ్ నారాయ ణలకు పార్టీ కార్యాలయంలో స్వాగతం పలికారు. ఇప్పటికే సాగునీరు, తాగునీరు, విద్యుత్ పై బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాటిని ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. వడ్ల కొనుగోలు కేంద్రాల దగ్గర ఎలాంటి ఇబ్బందులు వచ్చినా కార్యకర్తలు దగ్గరుండి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. రైస్ మిల్లర్లతో, అధికారులతో ఇబ్బంది ఏర్పడితే మమ్మల్ని సంప్రదిస్తే వెంటనే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, నాయకులు కొత్తపల్లి దేవయ్య, గంట బుచ్చగౌడ్, చెన్ని బాబు, బీపేట రాజు, గొల్లపల్లి మల్లేశం, దండు శ్రీనివాస్, సూడిది రాజేందర్, బానోతు రాజు నాయక్, మల్లారెడ్డి, వద్నాల దేవయ్య, అనవేని రవి, గణపతి భూమిరెడ్డి పాల్గొన్నారు.

## మండల గౌడ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 18, (జనం సాక్షి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్ర ంలోని హెచ్‌పి పెట్రోల్ బంకు సమీపంలో మండల గౌడ సంఘ భవనానికి గౌడ కులస్థుల ఆధ్వర ్యంలో చిదుగు రాధా, గోవర్ధన్ గౌడ్ లు గురువారం భూమి పూజ నిర్వ హించారు. గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో మండల గౌడ సంఘ భవన నిర్మాణ కల నేటితో నెరవేరిందని, ఉద్దేశంతో నిర్ణయించుకున్న గోవర్ధన్ గౌడ్ సుమారు 11 లక్షల విలువ గల 310 గజాల స్థలాన్ని గౌడ కులస్థులకు ఇవ్వడం జరిగిం దన్నారు. ఈ స్థలాన్ని నిర్వీర్యం చేయకుండా ప్రతి ఒక్కరు భవన నిర్మాణానికి సహకరిం చాలన్నారు. మండల అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్ భవన నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చినందుకు సంతోషంగా ఉందని కార్తీక్ గౌడ్‌ను ఆదర్శంగా తీసుకొని దాతలు ముందుకు రావాలని అలాగే కుటుంబానికి 500 చొప్పున జమ చేసి నిర్మాణానికి ఏ పార్టీ సహకరించిన నిరాకరించవద్దని భవిష్యత్తులో కూడా గౌడ కులస్థులకు అండగా ఉంటానని నిర్మాణం వెంటనే ప్రారంభించి సంవత్సరంలోగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. గౌడ కులస్తులు చిదుగు రాధా, గోవర్ధన్ గౌడ్‌ను సన్మానించి సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్, ఆకుల మురళీమోహన్ గౌడ్, ఉపాధ్యక్షులు కోల నారాయణ, కదిరి అంజాగౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి సుధాకర్ గౌడ్, డైరెక్టర్లు, మాజీ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ గౌడ్, గ్రామ ప్రెసిడెంట్లు, గౌడ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నెలలు గడుస్తున్నా సీఎంపీఎఫ్ చెల్లింపులో తీవ్ర జాప్యం

### ఆందోళనలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు



**గోదావరిఖని, ఏప్రిల్ 18, (జనంసాక్షి) :** వివిధ కారణాలతో పదవీ విరమణ చెందిన సింగరేణి ఉద్యోగులు వారికి అందవలసిన కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సీఎంపీఎఫ్) డబ్బులు సకాలంలో అందకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఉద్యోగులు పదవీవిరమణ చెం దిన రోజే వారికి పదవీవిరమణ అనంతరం రావలసిన డబ్బులను చెల్లించటానికి కావలసిన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పదే..పదే ఉన్నత అధికారులు చెప్పుతున్నా కార్యరూపం దాల్చడం లేదు.ఉద్యోగులకు సంబంధించిన సీఎంపీఎఫ్ లెక్కలలో పారదర్శకతో పాటు వారు రిటైర్ అయినప్పుడు వారికి అందవలసిన మొత్తాన్ని వెంటనే అందజేసేందుకుగాను ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తెచ్చామని ప్రకటించిన సీఎంపీఎఫ్ అధికారుల మాటలు, చేతలలో కనబడటం లేదని పలువురు మాజీ ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. సింగరేణి యాజమాన్యం, సీఎంపీఎఫ్ ట్రస్ట్‌బోర్డ్‌లు ప్రవర్తిస్తున్న తీరు వల్ల సింగరేణి మాజీ ఉద్యోగులు సమయానికి డబ్బులు అందక మానసికంగా తీవ్ర ఆందోళనకు గురౌతున్నారనే విమర్శలు వినవస్తున్నవి.వివరాల్లోకి వెళితే సీఎంపీఎఫ్ బోర్డ్ అందించే అన్ని సేవలను 01.02.2024 నుంచి ఆన్‌లైన్ చేస్తూ ఉద్యోగులకు సంబంధించిన అన్ని క్లైములను ఆన్‌లైన్‌లోనే పంపించాలని సింగరేణిలోని అన్ని ఏరియాలకు సమాచారం అందించడం జరిగింది. ఇందుకు సంబంధించిన శిక్షణా తరగతులను ఫిబ్రవరి నెలలో సంబంధిత అధికారులకు, ఉద్యోగులకు నిర్వహించడం జరిగింది. సీఎంపీఎఫ్ అందించిన సమాచారం సిబ్బందికి సింగరేణి అధికారులు తమ సిబ్బందికి చేరవేయడం ఆలస్యం చేయడంతో ఫిబ్రవరిలో రిటైర్ అయిన కొంతమంది ఉద్యోగుల క్లైమ్స్‌ను కుడా పాత పద్దతిలో ఆఫ్‌లైన్‌లో సీఎంపీఎఫ్ కార్యాలయానికి పంపించడ జరిగింది.అయితే వాటిని సీఎంపీఎఫ్ సిబ్బంది తిరిగి ఆయా ఏరియాలకు పంపించడం జరిగింది. ఈ క్రమములో ఫిబ్రవరి నెల నుండి రిటైర్ అయిన ఉద్యోగులకు సంబందించిన సీఎంపీఎఫ్ క్లైమ్స్‌ను ఆన్‌లైన్‌లో పంపుటకు యాజమాన్యం ఉపక్రమించింది.క్లైమ్స్ పంపడానికి సంబంధించిన సిబ్బందికి అవసరమైన శిక్షణ, సరైన అవగాహన లేకపోవడంతో గనులు, డిపార్ట్ మెంట్‌ల నుండి క్లైమ్స్ పంపించడంలో గందరగోళం నెలకొంది.క్లైమ్స్ ఆన్‌లైన్‌లో పంపడానికి కావలసిన ఏర్పాట్లతో పాటు సాంకేతిక లోపాలు సరిదిద్దే విషయములో సీఎంపీఎఫ్ కార్యాలయ అధికారులు, సిబ్బందితో సింగరేణి అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నదనే విమర్శలు వినవస్తున్నాయి.వివిధ కారణాల వలన ఇప్పటివరకు కూడా మెజారిటీ క్లైమ్స్ గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తున్నది. దీంతో ఫిబ్రవరి నెల నుండి వివిధ కారణాల వలన ఉద్యోగం నుండి తొలగిపోయిన సింగరేణి ఉద్యోగులకు సీఎంపీఎఫ్ డబ్బులు, పెన్షన్ అందకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు. దేశవ్యాప్తంగా సీఎంపీఎఫ్ సర్వర్‌లో అంతరాయం:ఫిబ్రవరి నెల నుండి దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ సేవలు ప్రారంబించిన కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరస్తులు కొందరు సీఎంపీఎఫ్‌లో ఉన్న డబ్బులుపై కన్నేసి, కొంతమంది సింగరేణి ఉద్యోగులకు ఫోన్ చేసి ఓటిపిల ద్వారా వారి సీఎంపీఎఫ్ డబ్బులు కాజేసినట్లు ప్రచారం జరుగుతున్నది.దీనికి తోడు ఎవరైనా సీఎంపీఎఫ్‌కు సంబంధించి ఫోన్ చేసి ఓ.టి.పి. అడిగినట్లయితే చెప్పకూడదని సీఎంపీఎఫ్ చెల్లింపులు ఆన్‌లైన్‌లో జరుగుతున్నందున ఏమరుపాటుగా ఉండాలని సింగరేణి ఉద్యోగులు,మాజీ ఉధ్యోగులందరికి సి.ఎం.పి.ఎఫ్. కార్యాలయాల నుండి హెచ్చరికలు రావడం కుడా సింగరేణి ఉద్యోగులను ఆందోళనకు గురి చేస్తున్నది.అంతేకాకుండా గత వారం రోజులుగా దేశవ్యాప్తంగా సీఎంపీఎఫ్ సర్వర్‌లో అంతరాయం ఏర్పడటం కుడా పలు అనుమానాలకు తావుఇస్తున్నది.సీఎంపీఎఫ్ సర్వర్ హ్యాక్ కావడం వల్లనే దాన్ని సరి దిద్దేంత వరకు కావాలనే సర్వర్ డౌన్ చేసినట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి హైదరాబాద్ సీఎంపీఎఫ్ రీజనల్ కమిషనర్ మంగళవారం రోజు హుటాహుటిన బెంగుళూర్ వెళ్ళినట్లు తెలియవచ్చింది.ఏది ఏమైనా గత కొద్ది నెలలుగా ఆగిపోయిన సీఎంపీఎఫ్ చెల్లింపులను సింగరేణిలో వివిధ కారణాల వలన రిటైర్ అయిన ఉద్యోగులకు వెంటనే చెల్లించేందుకు సింగరేణి యాజమాన్యం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, అలాగే కార్మిక సంఘాలు కూడా ఈ విషయంపై శ్రద్ధ వహించి సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

## కిరాణ మర్చంట్..రైస్‌మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

### రూ.80 వేల వంట సామాగ్రి అందజేత



**గోదావరిఖని, ఏప్రిల్ 18, (జనంసాక్షి) :** స్థానిక కోదండ రామాలయంలో కిరణం మర్చంట్..రైస్‌మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుంచి శ్రీసీతారామ చంద్ర స్వామి కళ్యాణాన్ని వీక్షించడానికి వచ్చిన భక్తులకు పులిహోర ప్రసాదం కొరకు ఆరు క్వింటర్ల బియ్యం, పులిహోర ప్రసాదం ఒక క్వింటల్ బియ్యం, అన్నదానానికి ఏడు క్వింటాళ్ల బియ్యం,నాలుగు నూనె డబ్బాలు, 70 కిలోల చింతపండు,25 కిలోల శనగపప్పు, 25 కిలోల పల్లీలు, 25 కిలోల మినప్పప్పు, 12 కిలోల ఎండుమిర్చి, సుమారు 80 వేల రూపాయల వంట సామాగ్రి కోదండ రామాలయం కమిటీకి అందజేశారు.కిరాణం మర్చంట్ , రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదండ రామాలయం శ్రీరామనవమి సందర్భంగా 80 వేల విలువగల వంట సామాగ్రి అందజేతకిరాణం మర్చంట్ మరియు రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదండ రామాలయం శ్రీరామనవమి సందర్భంగా 80 వేల విలువగల వంట సామాగ్రి అందజేతకిరాణం మర్చంట్, రైస్‌మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదండ రామాలయం శ్రీరామనవమి సందర్భంగా 80 వేల విలువగల వంట సామాగ్రి అందజేతకిరాణం మర్చంట్ మరియు రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదండ రామాలయం శ్రీరామనవమి సందర్భంగా 80 వేల విలువగల వంట సామాగ్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో కిరాణా షాప్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు చొక్కారపు వెంకటేశ్వర్లు, చిట్టిమల్ల కిషోర్, అప్పల ప్రసాద్, గడ్డం నవీన్, పుల్లూరి శ్రీనివాస్, గుండా ఆంజనేయులు, విశ్వనాథ్ గడ్డం సత్తయ్య, నగునూరి సత్యం, రాంకి, రాజు, సిహెచ్ కాశి, లక్కం బిక్షపతి, నాగ మల్లయ్య, చందర్, తిరుపతి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## జెండా మోసిన వారు గుండెల్లో ఉంటారు


## ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు



**బిచ్కుంద నిజాంసాగర్ ఏప్రిల్ (జనంసాక్షి)** జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గురువారం నాడు జుక్కల్ నియోజకవర్గంలోని మహమ్మద్ నగర్ మరియు నిజాంసాగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆకృత్యాలు, దౌర్జన్యాలు భరించి ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడకుండా ధైర్యంగా నిలబడి కష్ట కాలంలో కాంగ్రెస్ జెండా మోసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన కార్యకర్తలకు పాదాభివందనాలు తెలియజేశారు. తన మీద విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించిన జుక్కల్ ప్రజల రుణం తీర్చుకుం టానని అన్నారు. కార్యకర్తలు, ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే తన కోరిక అని పేర్కొన్నారు .పదిహేను సంవత్సరాలుగా జుక్కల్ కు పట్టిన దరిద్రం వదిలిందని, ఇక అందరికీ మంచి రోజులు రాబోతున్నాయని జోస్యం చెప్పారు. పార్టీ గెలుపు కోసం కష్ట పడిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని తేల్చి చెప్పారు. బ్రోకర్ గాళ్లు, కమీషన్లు దండుకునే వాళ్లు మాత్రమే అభద్రతా భావంలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తలు అందరూ చాలా సంతోషంగా ఉండాలని, అసెంబ్లీ ఎలక్షన్స్ కంటే రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని పిలుపునిచ్చారు. మిషన్ భగీరథ అధికారులతో మంచి నీటి గురించి రివ్యూ మీటింగ్ పెడితే నియోజకవర్గంలో 167 గ్రామాలకు త్రాగు నీటి సమస్య ఉందని అధికారులు తెలియజేయగా, తక్షణమే సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకొచ్చి బోర్లు వేసి ప్రజలకు త్రాగు నీరు సరఫరా చేస్తున్నామన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన మూడు నెలల్లోనే రోడ్లు, పాఠశాల భవనాలు, అంగన్వాడీ భవనాలు, పంచాయతీ భవనాలు, సెంట్రల్ లైటింగ్, ఆసుపత్రులలో అధునాతన వైద్య పరికరాలు ఇలాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ వెళ్తుంటే, హన్మంత్ షిండే కడుపు మంటతో పిచ్చి పిచ్చి ఆరోపణలు చేస్తున్నాడని అసహనం వ్యక్తం చేశారు. ఇక బీజేపీ అభ్యర్థి బి.బి పాటిల్ రెండు సార్లు ఎంపీ గా గెలి చి ఎటువంటి అభివృద్ధి చేయలేదని, ఇప్పుడు మళ్ళీ గెలిపిస్తే కొత్తగా చేసేది ఏం ఉండదని అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీలో ఉంటే ఓడిపోతానని భావించి బీజేపీ లోకి జంప్ అయ్యాడని అన్నారు. పదేళ్లు ఎంపీగా పని చేసి ఎంటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేనోడు ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని మళ్ళీ ఓట్లు అడగడానికి వస్తున్నాడని అన్నారు. అందుకే ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి సురేష్ షెట్కార్ గారిని గెలిపించాలని కోరారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని చెప్పారు. సురేష్ షెట్కార్ ని గెలిపిస్తే కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాడని ప్రజలకు వివరించారు. అనంతరం మహమ్మద్ నగర్ మరియు నిజాంసాగర్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మీటింగ్ కు వచ్చిన కార్యకర్తలకు స్వయంగా తానే భోజనం వడ్డించి, కార్యకర్తలతో కలిసి తాను భోజనం చేశారు. ఈ సమావేశంలో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, జుక్కల్ నియోజకవర్గంలోని ఎనిమిది మండ లాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాడిపత్రి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం



**ఆర్మూర్, ఏప్రిల్ 18 ( జనం సాక్షి):**ఆర్మూర్ మండలం అందాపూర్,మగ్గిడి,ఖానాపూర్ గ్రామలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాడిపత్రి జీవన్ రెడ్డి గారిని కాంగ్రెస్ పార్టీకి చేతు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఉపాధి హామీ కూలీలకు కోరారు.ముఖ్య అతిథిగా నిజామాబాద్ మాజీ గ్రంథాలయ చైర్మన్ మారా చంద్రమోహన్ రెడ్డి గారు,మాజి నిజాంసాగర్ కెనాల్ ఛైర్మెన్ యల్లా సాయిరెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంబి ంచిందని చెపుతూ, అందపూర్,మగ్గిడి, ఖానాపూర్ గ్రామంలో ఇప్పటివరకుఆనాడు ఇందిరమ్మ ఇచ్చిన ఇళ్ళు తప్ప ఇప్పటివరకు భారతీయ జనతా పార్టీ ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఆరు పథకాలను చెపుతూ నాలుగు పథకాలను అమలు చేయ డం జరిగిందని మరో రెండు పథకాలు ఎంపీ ఎలక్షన్లు పూర్తికాగానే అమలు పరుస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మండల ఎంపిపి పస్కా నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సాపల్లి జీవన్,ఆర్మూర్ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి,దెగాం ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్,అంకపూర్ ఎంపిటిసి ఏంసి గంగారెడ్డి,మగ్గిది మాజి సర్పంచ్ నర్సయ్య, మాజి సర్పంచ్ లక్ష్మీ నారాయణ గౌడ్, మాజి ఎంపిటిసి సభ్యులు జెన్నపల్లి గంగాధర్, మగ్గిడి దేవా రెడ్డి, పాల్గొన్నారు.

# సమస్యల ఒడిలో గ్రంథాలయాలు

## ఎమ్మెల్యే పట్టించుకోవాలని వినతి




**బిచ్కుంద జుక్కల్ ఏప్రిల్ (జనం సాక్షి** )అన్నివర్గాల ప్రజల కు విజ్ఞా నాన్ని పంచే గ్రంథాలయాలు సమస్యల సుడిగు ండంలో కొట్టుమి ట్టాడుతున్నాయి. నిధుల లేమి, మౌలిక వసతుల కొరత, అర కొర సిబ్బంది, తది తర సమస్యలు గ్రంథాలయాలను పట్టిపీడి స్తు న్నాయి. సంబంధిత అధికారుల ఉదాశీన వైఖరి వల్ల గ్రంథాల యాల్లో సమస్యలు తిష్ట వేశాయి. జుక్కల్ నియోజకవర్గ కేంద్రంతో పాటు వివిధ మండలాల గ్రంథాలయాలలో నిర్వాహకులు లేకపోవడం అదేవిధంగా పాత మెటీరియల్స్ తోనే కొనసాగుతున్నాయని సదరు విద్యార్థులు బాధపడుతున్నారు. ఉన్నత లక్ష్యాలతో ఏర్పాటు చేసిన గ్రంథాలయ సంస్థ కునారిల్లుతోంది. పురోభివృద్ధి సాధించాల్సిన గ్రంథాలయాలు తిరోగమన బాట పడుతున్నాయి. సాంకేతికత అభివృద్ధి చెందినా గ్రంథాలయాల్లో విద్యార్థులు పూర్తిస్థాయి సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించుకోలేక పోతున్నారు. టెట్ డీఎస్సీ వంటి వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే ఉపాధ్యాయ, ఇంజనీరింగ్ విద్యార్థులు, పండితులకు కావాల్సిన రిఫరెన్స్ పుస్తకాలు కూడా లభించని దౌర్భాగ్య పరిస్థితి గ్రంథాలయాల్లో నెలకొంది. ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని విద్యార్థులు కోరుతున్నారు.

# వీణవంక లో పాఠకులు గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

## గ్రంథాలయ పాలకురాలు ఎం.కె లక్ష్మి



వీణవంక ఏప్రిల్ 18 (జనం సాక్షి)వీణవంక మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయంలో పాఠకులు వేసవి సెలవుల్లో విద్యార్థిని విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొవలని వీణవంక గ్రంథాలయ పాలకురాలు ఎం.కె లక్ష్మి అన్నారు గ్రంథాలయాలు వాటి ఉపయోగాలపైన గ్రంథాలయ అవగాహన సదస్సు వీణవంక లో గ్రంథాలయం కొన్ని దశాబ్దాల నుండి ప్రవేట్ కిరాయి ఇంట్లో ఉండగా గురువారం ప్రభుత్వం కట్టించిన నూతనంగా నిర్మించిన గ్రంథాలయం భవనంలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ గ్రంథాలయంలో సుమారు 50మంది విద్యార్థిని విద్యార్థులు సదస్సులో పాల్గొనగా వేసవి కాలంలో సమయాన్ని గ్రంథాలయంలో కేటాయించుకుని పుస్తక పఠణ శక్తి.పెంపొందించుకొని చిన్నతనంలోనే పోటి పరీక్షల పైన అవగాహన వచ్చి మీ తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చుకుంటూ ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకోవాలని గ్రంధా పాలకురాలు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు లింగయ్య అవగాహన సదస్సులో పాల్గొని మీకు అందుబాటులో ఉన్న గ్రంథాలయంలో100 రూపాయలు ప్రవేశ రుసుము ఒకసారి చెల్లించి సభ్యత్వం తీసుకుంటే గ్రంథాలయంలోశాశ్వతంగా సభ్యత్వం పొందవచ్చని వారన్నారు ఈ రోజులలోపోటీ తత్వంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలంటే విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయంలో అందుబాటులోఉండే పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాల ద్వారా చదువుకోవాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎండి సాహెబ్ హుస్సేన్.గ్రంధాలయ సేవకురాలు పద్మ. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీరాముని శోభాయాత్రలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 18,(జనంసాక్షి) :** శ్రీరామ నవమి సందర్భంగా జూ లపల్లి మండల కేం ద్రం లో హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం రేగడి మదికుంట గ్రామంలో ఆంజనేయ స్వాముల గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామ నవమి శోభయాత్రలో బిజెపి రాష్ట్ర నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ పాల్గొన్నారు. అనంతరం సదయ్య గౌడ్ మాట్లాడుతు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సీతారాముల ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో,పాడి పంటలతో సువిశాలంగా ఉండాలని కోరుకున్నారు.

## దుబ్బపల్లి చెకోపోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ శ్రావణ్ కుమార్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 18,(జనం సాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం మండలంలోని దుబ్బపల్లి చెక్పోస్ట్ వద్ద ఎస్సై శ్రావణ్ కుమార్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి తదితరులు వాహనాల తనిఖీని చేపట్టారు .ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాహనాలలో 50 వేల రూపాయలకు మించి నగదు తీసుకువెళ్తే సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు దుబ్బపల్లి చెక్పోస్ట్ వద్ద పోలీస్ సిబ్బంది నిరంతర వాహన తనిఖీలను చేపట్టి డబ్బుతో పాటు మద్యం ఇతర ఎన్నికల్లో ప్రలోభాలకు గురిచేసే ప్రతి వస్తువుపై నిఘా ఉంటుందని పేర్కొన్నారు. ఆర్డీవో గంగయ్య చెక్పోస్ట్ సందర్శించి పలు సూచనలు చేశారు.

## పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జిగా కలువల శ్రీనివాస్ నియామకం



**సుల్తానాబాద్,ఏప్రిల్ 18(జనం సాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్లమెంటు ఇన్చార్జిల ను నియామకం చేసినట్లు ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ నగరంగారి ప్రీతం ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎస్సీ డిపార్ట్మెంట్ ఇన్చార్జిగా మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత కల్వల శ్రీనివాసును నియమించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.

## ఘనంగా కలశ గణపతి పూజ, అఖండ దీపారాధన అగ్ని ప్రతిష్ట, ఆవాహిత దేవత హెూమములు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 18(జనం సాక్షి):** మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో గురువారం భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపనల్లో భాగంగా వేద పండితులు గూడా రమేష్ శర్మ ఆధ్వర్యంలోని 10 మంది వేద బ్రాహ్మణోత్తములచే అఖండ దీపారాధన యాగశాల ప్రవేశం రక్షాబంధనం గణపతి పూజా కార్యక్రమం పంచగవ్య ప్రాసనం అగ్ని ప్రతిష్ట వివాహిత దేవత హెూమముల పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూసాల గ్రామానికి చెందిన గుర్రాల మల్లేశం బుర్ర శ్రీనివాస్ గౌడ్ పురం ప్రేమ్ చందర్ రావు కోట రంగారెడ్డి వేగోళం అబ్బయ్య గౌడ్ వేగోళం శంకర్ గౌడ్ వలస నీలయ్య పురం రమణ తమ్మనవేని సతీష్ కంకణాల తిరుపతి కొయ్యడ రమేష్ అలుగువెల్లి తిరుపతిరెడ్డి చొప్పరిసుమన్ ఉస్తెం రవీందర్ గుర్రాల శ్రీనివాసుల దంపతులు హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేగోళం శ్రీనివాస్ గౌడ్ తో పాటు సాంబమూర్తి పాల్గొనగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత అన్ని వర్గాల ఆమోదంతో అందరి సహకారంతో భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి కార్యక్రమాన్ని 18 నుండి 21 వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు.

## ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 18(జనంసాక్షి) :** గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నాలుగు మండలాలు, సుల్తానాబాద్,జులపల్లి, ఎలిగేడ్,ఓదెలఉపాధి హామీ పథకం క్షేత్రశాయి సిబ్బందితో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్ సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో రవీందర్ రాథోడ్ మాట్లాడుతూ ప్రతి గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచడం.పని వద్ద సౌకర్యాల కల్పన నీడ నీరు వివిధ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో ఏపీ డి సత్యనారాయణ, ఎంపిడివో దివ్య దర్శన్ రావు, హెచ్ ఆర్ మేనేజర్ రమేష్, ఏపీవోలు, జేఈలు , టీ ఏ లు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గోన్నారు.

## ఎండ సైతం లెక్కచేయకుండా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు


### సంఘీభావం తెలిపిన దాసరి ఉష



సుల్తానాబాద్,ఏప్రిల్ 18(జనం సాక్షి) : ఎండను సైతం లెక్కచేయకుండా ఇసుక క్వారీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గట్టేపల్లి మానేరు వాగు వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి.గురువారం దీక్ష శిబిరాన్ని బి ఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దాసరి ఉష అఖిలపక్ష కమిటీ నేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు ఎంపీటీసీ సభ్యులు శీలం శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన 18 ఇసుక క్వారీల అనుమతులను వెంటనే రద్దు చేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఇంకా ఉదృతం చేస్తామని హెచ్చరించారు. రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం విచారకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక క్వారీల వల్ల ఇష్టారాజ్యంగా ఇసుకను నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణా చేస్తున్నారని తద్వారా వేసవి కాలం కావడంతో త్రాగునీరు కూడా దొరికే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల మనోభావాలను గౌరవించి ప్రభుత్వం సంబంధిత అధికారులు వెంటనే ఇసుక క్వారీల ను రుద్దుపరిచి ప్రజలను ఆదుకోవాలని కోరారు. ఇసుక క్వారీల అనుమతులను రద్దు చేసేంతవరకు తమ యొక్క ఆందోళన ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కోడి కనకయ్య నల్లవెల్లి రాజమౌళి తో పాటు రాజారాం గుర్రం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## వలస నీలయ్య దంపతుల ఔదార్యం

### భూదేవి సహిత మహాలక్ష్మి బొడ్రాయి



**సుల్తానాబాద్,ఏప్రిల్ 18(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన లో భాగంగా 18 నుండి 21 వరకు జరగనున్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి పూసాల గ్రామానికి చెందిన కీర్తిశేషులు వలస కాంతమ్మ వీరేశం జ్ఞాపకార్థం ఒక లక్ష ఇరువది వేల రూపాయల సొంత ఖర్చులతో వలస నిలయ్య స్వరూప దంపతులు ప్లాట్ఫారం నిర్మాణంతోపాటు విగ్రహాలను విరాళంగా అందజేసి తమ యొక్క ఔదార్యాన్ని చాటుకున్నారు.

## దుబ్బపల్లి చెకోపోస్ట్ ను సందర్శించిన ఆర్డిఓ గంగయ్య



**సుల్తానాబాద్,ఏప్రిల్18(జనంసాక్షి) :** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో గురువారం మండలంలోని దుబ్బపల్లి వద్ద గల చెక్పోస్టును పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఎస్సై శ్రావణ్ కుమార్ అనిల్ రెడ్డి తదితరులు సందర్శించి పలు సూచనలు చేశారు. హెచ్చరించారు. పార్లమెంటు ఎన్నికలు అయ్యేంతవరకు చెక్ పోస్ట్ ల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందని అన్నారు.

## పెగడాపల్లిలో శ్రీ మరిగమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన



**బోధన్, ఏప్రిల్ 18 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో గురువారం శ్రీ మరిగమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా గణపతి ఆరాధన పుణ్యవచనం, అగ్ని హెూమం యజ్ఞం నీటి మరియు దాన్య దివాసము ఫల పుష్ప మొదలగు విగ్రహాలకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఈ నెల 19వ తేదీన ప్రాణ ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిగమ్మ దేవాలయం ఆలయ కమిటీ సభ్యులు టి రామయ్య, అబ్బయ్య, పోశెట్టి, భాను ప్రకాష్, మోహన్, సురేష్,లు, మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి బోధన్ ఎంపీపీ దంపతులు భవానిపేట్ మాజీ సర్పంచ్

**బోధన్, మార్చి 18 ( జనంసాక్షి ) :** మండల పరిషత్ అధ్యక్షురాలు బుద్దె సావిత్రి రాజేశ్వర్ లు త్వరలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనునట్లు మండలంలో ప్రచారం జోరుగా సాగుతుంది. టిఆర్ఎస్ పార్టీలో కీలక వ్యక్తిగా చలామణి కావడంతో పాటు తన రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చలేని నాయకుడిగా గుర్తింపు సాధించి, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే బుద్దె రాజేశ్వర్ గులాబీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరితే బోధన్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టు వస్తుందనేది మాత్రం నిజం. బోధన్ మండలంతో వాడు నియోజకవర్గంలోని నాయకులు, ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉన్న బుద్దె రాజేశ్వర్ గులాబీ వాటిని వీడెందుకు ప్రధాన కారణం బోధన్ మండల మాజీ జెడ్పిటిసి ఇల్తేపు శారద శంకర్ ప్రధాన కారణమనే పుకార్లు జోరుగా వినిపిస్తున్నాయి. మాజీ జడ్పీటీసీ దంపతులకు దాంతో రేపో మాపో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో బోధన్ ఎంపీపీ దంపతులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం లాంచడమేనని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేస్తున్నారు. అలాగే బోధన్ మండలంలోని భవానీపేట్ మాజీ సర్పంచ్ కృష్ణ సైతం గులాబీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ యువ నాయకుడు ఒత్తిడి మేరకు భవానిపేట్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ఎంపీ ఎన్నికల సమయంలో బోధన్ ఎంపీపీతో పాటు మాజీ సర్పంచులు గులాబీ పార్టీని వీడడం పార్టీకి తీరని లోటు అనేది మాత్రం నిజం.